# గతజలసేతుబంధనం

ఇంద్ర ధనుస్సుకి మెరుపుల తళుకద్ది, వెన్నెల చీర కడితే బాపూ బొమ్మవుతుంది. దానికి గులాబి రంగుని చందనంతో రంగరించి రంగు లద్ది ప్రాణం పోస్తే అచ్చం రుక్మిణి అయిపోతుంది.


ఆమె నవ్వుల్లో నన్నజాజులు తొలకరి చినుకుల్లా కురుస్తాయి. ఆమె బుగ్గల్లో ఎర్ర గులాబీలు సిగ్గులయి మొగ్గ తొడుగుతాయి. వెయ్యి వర్ణన లెందుకు - దివి నుంచి పొరపాటున జారిపడిన అప్సర, రుక్మిణి.

అటువంటి రుక్మిణిని మా ఇంటి కోడలిగా తెచ్చుకోవడం నసేమిరా నా కిష్టం లేదు.

గుడి కట్టి పూజించవలసిన దేవతను చీపురుతో ఇల్లూడవ మనడం, 'జ్యోతి స్వరూపమైన ప్రకృతి కాంతను పొట్టుపొయ్యి ముందు కూర్చొబెట్టడం చాలా అసంబద్ధమైన, అనవ్యామైన పనులు.

అసంబద్ధం, అనవ్యామైన కార్యాలు

బాబ్జీ



నిత్యకృత్యాలైన సమాజాని కిదేమీ వింత కాకపోవచ్చు గాని, బంగారు లేడిలాంటి రుక్మిణిని పెద్దపులివంటి మా మేనత్త కెర వేయడం నాకు సుతరామూ ఇష్టం లేదు.

ఆమె అందం నా కళ్లకు బంధమై, ఆ సౌందర్య జ్యోతి ప్రభలో నా మనసు శలభంలా మాడిపోయింది. అత్తయ్యా కట్నం కోసం పేచీ పెడుతున్నా సరే నేను కాదని ఒప్పేసుకున్నాను.

ఇక్కడ. అత్తయ్యంటే మా మేనత్త గురించి కొంచెం చెప్పాలి. ఆమె మహర్జాతకురాలు. పెళ్ళయినేటే పెనిమిటిని లేపేసింది. అప్పటి కావిడ వయసు ఆరో, ఏడో, అప్పటికి మా నా న్నింకా పుట్టలేదు. మా నాన్న పుట్టాక మా తాత టపా కట్టేశాడు. చెట్టంత మనిషి పోయిన బెంగతో మా నానమ్మ టపా కట్టేసింది. మొత్త మంతా వెళ్లిపోయేసరికి మా నాన్న చంటిపిల్లవాడు. ఆయన్ని మా మేనత్త గారాబంతో పెంచి చెడగొట్టింది. ఆయన మా అత్త సలహా సంప్రదింపులు లేకుండా ఏ పనీ చేసేవాడు కాడుట.

అటువంటి సత్పురుషుడి కడుపున ఇటువంటి దుష్టుడిని నేను పుట్టడం ఆవిడకు మింగుడు పడేది కాదు.

మాటకు ముందు, "ఆ తల్లి బుద్ధు లెక్కడికి పోతాయి!" అని ఎత్తిపొడిచేది.

ఆ మాటకు నేను రెచ్చిపోయి, చేతి కేది దొరికితే అది ఆవిడ మీదకు విసిరేసేవాణ్ని అలా విసిరిన ఒక కత్తిపీట, మరో గాజు చెంబు ఆవిడ శరీరం మీద మాయని గుర్తులను మిగిల్చాయి.

అసలు మా నాన్న పోయేటప్పటికి నాకు ఊహ తెలియదు. ఆయన మాయదారి జ్వరం వచ్చి పోవడంతో మా ఇల్లు మరోసారి మగ దిక్కు లేనిదయింది.

నాకు బాగా జ్ఞాపకం -

మా అత్తయ్య రాక్షస రూపం నా కింకా గుర్తుంది. ఆమె మా అమ్మను చాలా హింసించేది.

ఆమె మా అమ్మను కొట్టడం అదే మొదటిసారి కాదు. గాని, అదే చివరిసారి కావడంచేతో, ఆ రోజు ఆవిడ దౌష్ట్యం మరీ శ్రుతిమించడంచేతో నా కళ్లలో ఈనాటికీ ఆ సంఘటన సినిమా రీలులా ఆడుతుంది.

అప్పటికి అరగంట పైగానే అమ్మని కర్రతో కొడుతూనే ఉంది. ఆ కర్ర విరిగిపోవడం నాకు గుర్తే. అప్పుడు పచ్చడిబండ తెచ్చి నెత్తి మీద మోదింది.

మా అమ్మనుదుటి నుంచి రక్తం కాలువలై ఆమె తెలివితప్పి పడిపోవడం నాకు ఇంకా గుర్తుంది.

పొయ్యి కుమ్ములో కాల్చిన అట్లకాడ తెచ్చి మా అమ్మ చీర జరిపి వాత పెట్టడం, స్పృహతప్పి ఉండి కూడా అమ్మ హృదయ విదారకంగా కేకలు పెట్టడం నాకు బాగా గుర్తే.

ఆ దుష్ట క్షణాలు స్మృతిపథంలోకి వచ్చినప్పుడల్లా ఒళ్లు జలదరించేది.

అది సరే, ఆ రోజు నే నెప్పుడు నిద్రపోయానో నాకు గుర్తు లేదు కాని, అర్ధరాత్రి మేలుకున్నాను.

ఊపిరి ఆడనంతగా మా అమ్మ నన్ను తన గుండెల కద్దుకోటం గుర్తుంది. మా అమ్మ కన్నీళ్లతో నా తల పూర్తిగా తడిసిపోయింది.

ఆ రోజు మా అమ్మ అంత వింతగా ఎందుకు ప్రవర్తిస్తోందో అర్థం కాలేదు కాని కొంచెం వయసొచ్చాక ఆమె బాధ అర్థమయింది.


మా మేనత్త బాధలు పడలేక ఆ రాత్రే మా అమ్మ పేరంటాలు గుండంలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఊబిలోనే కూరుకుపోయిందో, మొసళ్లే తినేశాయో తెలియదు కాని, ఆమె చీర మాత్రం తెల్లారి గుండంలో తేలింది.

మా మేనత్త బాధలు పడలేక మా అమ్మ చచ్చిందని ఊరంతా అనడం అప్పుడు నా కంతగా తెలియకపోయినా, తర్వా త్తర్వాత బాగా తెలిసింది.

అటువంటి పెద్దపులి బోనులోకి రుక్మిణిలాంటి లేడి కూనను తేవడం బుద్ధితక్కువ పనే!

కాని వాడిపోతా యని పువ్వుల అందాన్ని చూడటంగాని, పరిమళాన్ని అఘ్రాణించడంగాని చేయకుండా ఉండలేము.

అయితే ఇక్క డొక విషయం చెప్పాలి. మా




అత్తకు నే నంటే ప్రాణం. నిజానికి ఆమె ప్రాణాలన్నీ నామీదే పెట్టుకుని బతుకుతోంది. ఒకవిధంగా ఆమె ప్రేమకు నేను బందీనే. కానీ నాలో ప్రవహించే అమ్మ రక్తం ఆవిడ మీద ప్రతీకారం తీర్చుకుంటూంది.

నన్ను తిట్టినా నాకు కోపం రాదు గాని, మా అమ్మ నేవన్నా అంటే మాత్రం నేను నేను గాను. తర్వాత పరిణామాలు చాలా విషమంగా ఉండటం అనుభవాని కొచ్చి ఆ విషయంలో ఆవిడ చాలా తగ్గిపోయింది.

ఆపై నేను పెద్దవాణ్ని కావడం, తన సలహా లెక్క చేయకపోవడం ఆవిడకు బాధ కలిగించినా, నాపై ఆమె అభిమానం చెక్కు చెదరలేదు.

ఆమె నన్ను ద్వేషించాలనీ, నేను ఆవిడకు దూరంగా జరగాలనీ నా కెంతో కోరికగా ఉండేది. ఆ విధంగా మా అమ్మకు చేరువై మాతృ ఋణం తీర్చుకుందా మనే ఆశ.

అయితే ఈ విషయంలో నా ఆశ నిరాశే.

సరే, అసలు విషయానికి వద్దాం.

రుక్మిణి విషయంలో నేను చాలా జాగ్రత్తలు తీసుకున్నాను. ఆమె నీడ కూడా తన మీద పడకూడదనే ఆంక్ష విధించాను.

పుట్టింట తాను వంటా వార్పూ చేసిందే అయినా, తను వంట గదిలో అడుగుపెట్టకూడదని నిర్బంధించాను. తన కాలక్షేపానికి పుస్తకాలు, పత్రికలు, వీడియో కేసెట్లు దండిగానే ఏర్పాటు చేశాను.

తనకు ఇల్లు బోర్ కొట్టకుండా రోజూ సాయంత్రం సినిమాకో, గుడికో, పార్కుకో తీసుకెళ్లేవాణ్ని.

ఒకరోజు సాయంత్రం పార్కులో సుందరం కలిశాడు.

సుందరం నా నేస్తం. కొత్తగా పెళ్లయినవాణ్ని ఇబ్బంది పెట్టడ మెందుకనుకున్నాడో, ఏమో - ఈమధ్య అసలు మా ఇంటికి రావడం మానేశాడు.

"ఇతను సుందరం, నా ప్రాణస్నేహితుడు. చిన్న సైజు రచయిత కూడాను" అని రుక్మిణికి పరిచయం చేశాను.

"రాగ ద్వేషాలు రచయిత సుందరం మీరే కదూ!" అంది రుక్మిణి.

"అరె! నీకెలా తెలుసు?" అన్నాను.

"అదేమిటండీ! మ నింట్లో ఈయన పుస్తకం ఉంది. వెనుక ఈయన ఫోటోతో పరిచయం కూడా ఉంది" అంది.

సుందరం ఏమనాలో తోచనివాడిలా నిల్చున్నాడు.

"అవును కదూ! వీడే ఎప్పుడో ఆ పుస్తకం నాకు ఇచ్చాడు. సరిగ్గా చూడలేదు" అన్నాను.

"అవునండీ! వీడు కాలేజీ మానేశాక పుస్తకం పుచ్చుకుంటే ఒట్టు!" అన్నాడు నవ్వుతూ.

"అవునండీ! ఇంటినిండా పుస్తకాలు చూసి ఈయ నెంత సాహిత్యాభిమానో అనుకున్నాను. అందులో ఒక పుస్తకమైనా ఈయన చదివినట్టు లేదు" అంది.

"సాహిత్యాభిమానం విషయంలో వీణ్ని తీసివేయకూడదండోయ్! నేను కొనలేని మంచి

## రచయితలకు మనవి

**ఆంధ్రప్రభ వారపత్రికలో ప్రచు[illegible]నల పారితోషికం విషయమై ఇదివరకు చాలసార్లు వివరించాము. కాని రచయితలు మళ్లీ మళ్లీ అవే ప్రశ్నలతో ఉత్తరాలు రాస్తూండడం కారణంగా మళ్లీ వివరాలు ఇస్తున్నాము. దయచేసి చదవండి. గుర్తుంచుకోండి.**

కథలు, కార్టూన్లు, కవితలు వంటి వాటికి పారితోషికం ఉంటుంది. జోకులు కనీనం రెండయినా ఒకే నంచికలో అచ్చయితే పారితోషికం ఉంటుంది, లేకపోతే ఉండదు. లేఖలకు పారితోషికం ఉండదు.

అచ్చయిన 8-10 వారాలలో పారితోషికాలు, బహుమతి మొత్తాలు మీకు చేరుతాయి. ఈలోగా ఉత్తరాలు రాసినా వాటికి నమాధానం ఇవ్వడం వీలుకాదు.


రు. 50/-లు గాని, అంతకన్న ఎక్కువ పారితోషికం గాని చెక్ రూపేణా మాత్రమే వంవుతాము. దీనికి మినహాయింపు ఉండదు. ఆ చెక్‌ను మార్చుకోవడానికి కావలసిన బ్యాంకి అకౌంటు తమ పేరుతో తెరుచుకోవడం రచయితల బాధ్యత. ఆ మొత్తాన్ని ఇంకే ఇతర రూవంలో వంవడానికి వీలువడదు.

రచనలను కలం పేరుతో వంపేవారు తమ అనలు పేరును [అచ్చయిన వక్షంలో పారితోషికం వంవవలసిన పేరును] రచన మీదే రాయాలి. లేకపోతే కలంపేరుతోనే చెక్/ఎం.ఓ. వంవుతాము. ఆ తర్వాత మార్పుమంటే వీలుకాదు అని విధిగా గుర్తించండి.

వివిధ పోటీలలో విజేతలను లాటరీ వద్ధతిలో ఎన్నుకుని పారితోషికం వంవుతాము. ఇందులో ఎటువంటి నందేహాలకు కాని, ఉత్తర వ్రత్యుత్తరాలకుగాని ఆస్కారం లేదు అని గమనించ ప్రార్థన.

**ఈ నూచనల వ్రకటనను కత్తిరించి దగ్గర ఉంచుకోండి. మీకూ, మాకూ కూడా నహాయకారిగా ఉంటుంది.**

**నంపాదకుడు**



ఖరీదైన వుస్తకాలు వీడిచేత కొనిపించి నేను చదువుతుంటాను. ఆ విధంగా వాడూ సాహిత్య సేవ చేస్తున్నట్లే" అన్నాడు నవ్వుతూ.

"ఏడిశావ్‌లే, ఊరుకోరా! నీ మాటలు నమ్మి నన్ను మరీ అడవి మనిషి ననుకుంటుంది" అన్నాను వాణ్ని గదమాయిస్తూ.

తర్వాత ఓ గంటసేపు వా ళ్లేదో సాహిత్య చర్చలో వడిపోయారు. మధ్యమధ్య శ్రీశ్రీ, ఆరుద్ర లాంటి పేర్లు కొద్ది తెలుస్తున్నాయి. ఒకోళ్లూ చీట్లపేక చూసి తలవట్టుకున్నట్లు - వాళ్ల చర్చ వింటూ నేను తలవట్టుకోక తవ్వలేదు. తనకు ఇష్టం కనుక ఆ బాధ నంతా భరించాను.

విడిపోయేముందు, "రేవు మా ఇంటికి టీకి రండి!" అంది నుందరంతో.

నేను మధ్యలో కలగజేసుకుని, "వాణ్ని టీకి పిలవడం నాకు ఇష్టం లేదు" అన్నాను.

వాడు వింతగా చూశాడు.

"అదేం?" అంది ఆశ్చర్యంగా.

"వాడు నా ఆప్తమిత్రుడు. వాణ్ని డిన్నర్‌కే గాని, టీకి పిలవడం నాకు ఇష్టం ఉండదు" అన్నాను సీరియస్‌గా.

"చంపేశారు!" అంది ఆనందంగా.

"వాడు కాదండీ, రేవు మీరు చంపేస్తారేమో నని జడుస్తున్నాను" అన్నాడు నుందరం.

"అదేం?"

"అదే మీ చేతి పాకంతో" అన్నాడు నవ్వి.

"తినబోతూ రుచు లడగడం ఎందుకు?" అంది తనూ నవ్వి.

తెల్లారి ఆదివారం తనే వంట చేస్తా ననడంతో నేను భయవడ్డాను. తన చేత్తో అమృతం కురిపించగలదని తెలిసి విస్మయంతో ఆనందవడ్డాను.

నుందరం కూడా ఆమె వంటను చాలా పొగిడాడు.

డాబా మీద వెన్నెల్లో కూర్చుని కబుర్లు చెప్పుకుంటున్నాం. వాళ్ల మాటల్లో వాళ్లున్నారు. నే నెప్పుడు నిద్రపోయానో నాకే తెలియదు.

నాకు నిద్రాభంగం చేయడం ఇష్టం లేనట్లు డాబా చివర నుంచుని తగ్గుస్థాయిలో మాట్లాడుకుంటున్నారు.

"నాకు సాధ్యమంటారా?" అంది రుక్మిణి.

"మనలో దృక్కోణమూ, భావుకత ఉండాలే గానీ, రాయలేకపోవడ మంటూ ఉండదు."

"అయితే రేవు ప్రారంభిస్తాను."

"తవ్వకుండా రాయండి."

ఒక్కసారి గట్టిగా అరిచాను - "ఇవ్వటి కున్న రచయిత్రులతోనే తెలుగు జనం చచ్చిపోతున్నారు. నువ్వింకో రచయిత్రిని పుట్టించడం మహా ఘోరం!" అని.

రుక్మిణి సిగ్గువడి, "మీరు విన్నారా?" అంది.

"ఏం వినకూడదా?"

"చూడండి! ఈయనకు నే నంటే అలును" అంది కొంచెం కోవంగా.

"లేదురా, ఆవిడలో మంచి పాఠకురాలే కాకుండా మంచి భావుకత ఉంది. వ్రయత్నిస్తే విజయం సాధించగలదు" అన్నాడు నుందరం.

"ఓరి పిచ్చి నన్నాసీ! ఆడవాళ్ల చేతికి కల మిచ్చినా అది గరిటగానే భావించి రకరకాల పాకాలు తయారుచేసి జనం మీదికి వదులుతారు. ఆ దెబ్బతో తెలుగు జాతి తా!" అన్నాను నవ్వుతూ.

"మీకు నే నంటే అలును!" కోవంతో అటు తిరిగి నవ్వింది.

"నరే, చాలా రాత్రయింది. నేను వస్తాను, వస్తానండీ!" అన్నాడు నుందరం.

"మళ్లీ ఆదివారం తవ్వకుండా రండి!" ఆహ్వానించింది.

"అదివారమా? వద్దు" అన్నాను.

"ఏం?" అంది కోవంగా.

"నీ వ్రయత్నం రేవటినుంచే ప్రారంభించు. తెలుగు పాఠకుల్ని చంవు. బంగారంలాంటి నా ఆదివారాన్ని మాత్రం ఖూనీ చెయ్యొద్దు!" అన్నాను

"ఏమిట్రా నువ్వనేది, నా కర్థం కావడంలేదు" అన్నాడు వాడు.

"నీ కెలాగూ ఖాళీయే కదా! రేవట్నుంచే ఆవిడకు విద్య ప్రారంభించు. నువ్వు దగ్గరుండి ఆవిడతో సాహిత్యాక్షరాలు దిద్దించు. సాహిత్య నరస్వతిని చెయ్!" అన్నాను.

"నిజంగా?" అంది తను ఆనందంతో.

"కాని ఒక్క షరతు. ఆదివారం మటుకు సాహిత్యానికి సెలవు పెట్టేయ్యాలి" అన్నాను.

"ఇంతకీ ఆయనకు తీరి కుంటుందో, ఉండదో!"

"వాడికా! తీరికా? వాడికి ఉన్నదే అది. అందుకేగా రచనా వ్యాసంగం పెట్టుకున్నాడు."

"నరే, వస్తాను. చాలా రాత్రయింది" అన్నాడు.

"రేవు వస్తారుగా?" అంది.

"నరే, మీ రొక దార్లో వడేవరకూ వస్తాను. తర్వాత మీ కాళ్ల మీద మీరు నిలబడగలరు."

"థాంక్స్!" అన్నాను.

"మీరు థాంక్స్ చెబుతా రేమిటి?" అంది.

"అవును, ఇవ్వటికైనా వదిలిపెడుతున్నందుకు."

"మీరు మరీనూ!" అంది కోవంగా.

"వా డంతేలెండి! కాని మనను వెన్న"

"రేవు కరగబెట్టి తాళింవు పెడతాను. అవ్వటిగ్గానీ దార్లోకి రాదు" అంది నవ్వుతూ.

"వాణ్ని మరీ అంత వేవుకు తినేయకండి! తల్లీ తండ్రీ లేని అర్భకుడు!" అని వాడు వెళ్లిపోయాడు.

ఆ రాత్రి ఆమె అనురాగంతో నన్ను ఏడేలోకాలకో తీసుకుపోయింది.

భార్య గాని, భర్తగాని వాళ్ల అభిరుచిని మనం ప్రోత్సహిస్తే వాళ్లు మన కంతకు వెయ్యి రెట్లు ఆనందం కలిగిస్తారని నిజం తెలుసుకున్నాను.

తర్వాత రెండు నెలలకి ఆమె నవల పత్రికలో సీరియల్‌గా వచ్చింది. దాని వెనుకనున్న కథ వాళ్లిద్దరికీ తెలియ దనుకోండి. ఆ ఎడిటర్ని దార్లో పెట్టడం చాలా కష్టమయిపోయింది. పార్టీ ఇస్తే ఇంకోటంటారు, ఇంకోటిస్తే మరొకటి అంటారు. కొంచెం ఖర్చయినా తప్పుతుందా. ఆ పుస్తకాన్ని మనం అచ్చు వేయించుకోవాలన్నా ఖర్చే కదా! అపై చదివే నాథుడుండడు. పత్రికలో అయితే ప్రజలు చచ్చినట్లు చదువుతారు. లేకపోతే నాగరకతకు వెనకబడిపోతామనే భయం.

ఓ రోజు సాయంత్రం ఇంటి కొస్తుంటే గేట్‌లో ఎదురయ్యాడు సుందరం. వాడి మొహం ఏదో కంగారుగా ఉంది.

"ఏమిట్రా వెళ్లిపోతున్నావు?" అన్నాను ఆపి.

"సారీ బ్రదర్! మన్నించు" అని కంగారుగా వెళ్లిపోయాడు.

ఇంతలో ఇంట్లో నుంచి రుక్మిణి హృదయ విదారకంగా అరుస్తున్న కేకలు వినిపించాయి.

కంగారుగా లోపలకు పరుగెత్తాను.

అదే సంఘటన.

ఇరవై ఏళ్ల క్రితం రాత్రి మా అమ్మ స్థానంలో రుక్మిణి ఉంది.

మా అత్తయ్య చేతిలో కర్ర విరగడం మళ్లీ కళ్లారా చూశాను.

నన్ను గమనించకుండా వచ్చడి బండ అందుకుంది.

ఈ 'శాడిస్టి'కి మేనత్తను చంపేయాలని ముందుకు పరుగెత్తాను.

ఏ పచ్చడిబండయితే మా అత్త అందుకుందో, అదే పచ్చడి బండతో మా అత్తయ్య నెత్తిమీద కొట్టాను.

ఆ మొహం రక్తంతో తడిసి స్పృహతప్పి పడిపోయింది.

ఆమె ఎడమ చేతిలో రెండు కాగితాలు. రుక్మిణి కంగారుగా లేచి అవి తీసుకోబోయింది.

కాని అత్తయ్య గుప్పిట తెరవలేదు.

నే వెళ్లి ఆవిడ చెయ్యి పట్టుకున్నాను. నా స్పర్శతో గుప్పిట విప్పింది.

ఆ కాగితాలు తెరిచాను.


"రుక్మిణీ!

"నిన్ను చూసిన మొదటి రోజే నిన్ను ప్రేమించాను. అయితే పరాయి పురుషుడి అధీనంలో ఉన్నావని జడుస్తూ వచ్చాను. కానీ నీకు నువ్వు నీ ప్రేమను వ్యక్తం చేస్తూ రాసిన ఉత్తరం చూశాక మనసు నిలుపుకోలేకపోతున్నాను. నిన్ను ఏకాంతంగా కలుసుకోవాలి. సమాధానం రాయగలవు.

సుందరం"

"సుందర్!

"నీ సమాధానం నన్ను మబ్బుల్లోతేలించింది. సౌందర్యపు విలువ తెలిసిన నీవంటి భావుకుడి కోసమే నేను చిన్నప్పటి నుంచీ కలలు కంటున్నాను. ఇన్నాళ్లకు నా కలలు పండాయి.




రేపు సాయంత్రం పార్కుకు వస్తాను. అక్కడి నుంచి ఎక్కడికైనా ఏకాంతంగా వెళ్లాం.

"నీ
రుక్మిణి"

ఉత్తరాలు మడిచి తన వంక చూశాను.

తల వంచుకుంది.

"నీకు వాడి మీద అంత మనసుంటే వెళ్లిపో! నన్ను వంచన చేయడ మెందుకు?" అన్నాను.

"తప్పయిపోయింది."

"తప్పులూ, మన్నించడాలూ వద్దు! నా నిర్బంధం లేదు. నువ్వు నిరాటంకంగా వెళ్లిపోవచ్చు" అని అత్తయ్యను రెండు చేతుల్లోకి తీసుకుని హాస్పిటల్‌కి పరుగెత్తాను.

ఎలా అయితే నేం ఆమె స్పృహలోకి వచ్చింది.

"అత్తయ్యా!" ఆమె గుండెల్లో తల పెట్టాను.


"అది నీకు ... అది నీకు ద్రోహం చేస్తోందిరా!" అంది మాటలు కూడదీసుకుంటూ.

"పోనీ అత్తయ్యా! అది ద్రోహం చేస్తే దాని కర్మ!" అన్నాను.

"బాబూ!" అంది కళ్లల్లోకి నీళ్లు తెచ్చుకుంటూ.

"ఏమి టత్తయ్యా!" అన్నాను.

"నీ అంత పెద్దమనసుతో ఆలోచించలేకపోయానురా, వెర్రి నాగన్నా! అలాగే నీకు కన్నతల్లిని కూడా దూరం చేశాను" అంది.



ఆమె అమ్మ గురించి ఇలా మాట్లాడటం వింతగా అనిపించింది.

"పోనీలే అత్తయ్యా! ఆ రోజు నువ్వు అమ్మను కొట్టావు. ఈ రోజు నేను నిన్ను కొట్టాను. జరిగిపోయింది మరిచిపోదాం."

"నేను చచ్చిపోబోయే ముందు నీ కో నిజం చెప్పాలి."

"ఏమిటత్తయ్యా!"

"మీ అమ్మ చచ్చిపోలేదురా!"

"ఆఁ!"

"అవును. ఈవేళ నీ పెళ్లాం చేయబోయినట్టే ఆవేళ మీ అమ్మ చేసింది. నీ అంత పెద్ద మనసుతో ఆలోచించలేక దాన్ని నేను హింసించాను. దానితో పూర్తిగా మనల్ని వదిలేసి వాడితో వెళ్లిపోయింది."

"మరి పేరంటాలు గుండంలో పడిందని ఊరంతా చెబుతుంటారు!"

"తెల్లవార్లూ దానికోసం వెదికీ వెదికీ తెల్లారి అది ఎవడితోనో వెళ్లిపోయిందంటే కుటుంబానికి పరువు తక్కువని దాని పాత చీ రొకటి తీసుకెళ్లి గుండంలో వేశాను. నే ననుకున్నట్టే తెల్లారి అందరూ అది గుండంలో పడిం దనుకున్నారు."

"సరే, అవన్నీ ఇప్పు డెందుకు? పోయినవాళ్ల గురించి మర్చిపోదాం."

"ఆ దేమిట్రా?"

"గత జల సేతుబంధనం."

"అది మీ అమ్మ?"

"నీ కన్నా అమ్మెవరత్తయ్యా?" అన్నాను ఆమె చేయి చేతిలోకి తీసుకుంటూ.

ఆ చెయ్యి అలాగే చల్లబడిపోతుందని నేను కలలో కూడా అనుకోలేదు. ఆ గుండె ఆనందంతో ఆగిపోయింది.

ఈ బంధమూ పోయింది.

రుక్మిణి నాతోనే ఉందా, సుందరంతో వెళ్లిపోయిందా అని మీ అందరికీ సందేహంగా ఉండొచ్చు. కాని ఈ కథకి ఆ విషయంతో పనిలేదు.

రుక్మిణి గాని, మా అమ్మ గాని మామూలు మనుషులు మాత్రమే!

★